పాపులను రక్షించడానికే క్రీస్తు శిలువ


వేటపాలెంలో శిలువతో వీధుల్లో ఊరేగింపు


క్రైస్తవులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్


ఇంకొల్లులో ప్రధాన వీధుల్లో శిలువ మోస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు


యద్దనపూడిలో సందేశం ఇస్తున్న పాస్టర్ పచ్చ


అద్దంకిలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న సంఘస్తులు

సర్వలోక మానవుల పాపములను హరించి, వారికి రక్షణ భాగ్యమును అందించేందుకు లోక రక్షకుడు ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని రుచి చూడాల్సి వచ్చిందని పాస్టర్ల సందేశం ఇచ్చారు. శుక్రవారం చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చిన్నారులు, యువత సిలువను మోస్తూ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. క్రైస్తవులు అందరూ ఏసుక్రీస్తు బోధనలు పాటిస్తూ జీవించాలని వాక్యం వినిపించి ప్రార్థనలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


చీరాలలో ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో శిలువను ఊరేగిస్తున్న క్రైస్తవులు

ఏపీఆర్‌జేసీ, పాలిసెట్‌పై ఉచిత అవగాహన

మేదరమెట్ల: పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏపీఆర్‌జేసీ, పాలిసెట్‌కు ఉచితంగా అవగాహన సదస్సును కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల బస్టాండ్ ఎదురుగా నేడు నిర్వహించనున్నామని జెన్యూన్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సు శనివారం ఉదయం 10 గంటల నుంచి ఉంటుందని సెంటర్ డైరెక్టర్ టీ.ప్రేమ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు.

ఎంపీని కలిసిన వైఎస్సార్ సీపీ శ్రేణులు


ఎంపీ నందిగం సురేష్‌ను సత్కరిస్తున్న కొప్పరపాడు నేతలు

బల్లికురవ: బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌కు రెండోసారి టికెట్ కేటాయించటంపై శుక్రవారం కొప్పరపాడు వైఎస్సార్ సీపీ నేతలు ప్రజలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ స్వగ్రామం ఉద్దండరాయుని పాలెం వెళ్లి కలిసి విజయానికి పూర్తి మద్దతునిస్తామని ప్రకటించారు. ఎంపీని కలసిన వారిలో కుందుర్తి అశోక్, గుంజి వీరాంజనేయులు, మూఢవత్ హరిశ్చంద్ర నాయక్, బొంతు మోహన్, బుర్రి దానారావు, గోపి, రావులపల్లి గణేష్, తదితరులు ఉన్నారు. గంగపాలెం గ్రామానికి నాయకులు బుడుగు సురేష్ మరికొందరు ఎంపీని కలిసి విజయానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

వైఎస్సార్ సీపీతోనే సుపరిపాలన


దివ్యాంగుడితో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

అద్దంకి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలన అందనుందని వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి అన్నారు. గడప గడపకు జగనన్న కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలోని 6వ వార్డులోని పుట్టరోడ్డులో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటి గడపకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరించి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల అర్జీల విచారణలో అలసత్వం తగదు


సూచనలందిస్తున్న రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: ఓటరు క్లైమ్‌ల విచారణలో అవకతవకలు లేకుండా చేయాలని బీఎల్వోలకు నియోజకవర్గ ఎన్నికల అధికారి, చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం నియోజకవర్గంలో ఉన్న 218 బూత్‌లెవల్ అధికారులకు ఓటరు క్లైమ్‌ల విచారణపై మున్సిపల్ ఓపెటీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలోని చీరాల మున్సిపాలిటీ, చీరాల రూరల్, వేటపాలెం మండలాల్లో ఓటరు క్లైమ్ (అర్జీలు) 185 వచ్చాయని వీటన్నింటిని బూత్‌లెవల్ అధికారులు క్షుణ్ణంగా విచారించి అవకతవకలు లేకుండా విచారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతీ అర్జీకి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు, సాక్షుల తప్పనిసరిగా ఉండి ఎక్కడా లోటుపాట్లు లేకుండా విచారణ పూర్తి చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.చక్రవర్తి, చీరాల, వేటపాలెం తహశీల్దార్లు నాసరయ్య, పి.కృష్ణకాంత్, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

రాతి ముఖమండప నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న కుటుంబ సభ్యులు

అద్దంకి: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజన్నాంజనేయ స్వామి దేవస్థాన రాతి ముఖ మండప నిర్మాణానికి దాతలు చేయూతనందిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం ఒంగోలుకు చెందిన మన్నం వీరాంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అనురాధ, అనుపమ, రూ.3 లక్షల విరాళాన్ని దేవస్థాన సిబ్బంది ద్వారా సహాయ కమిషనర్‌కు అందజేశారు.

కేజీబీవీలో ఇంటర్ దరఖాస్తులు

బల్లికురవ: బల్లికురవలోని కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ఎంఈసీ గ్రూపులో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కె. సరళకుమారి శుక్రవారం తెలిపారు. ఆరో తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ఎంఈసీలో 40 సీట్లకు బడిబయట ఉన్న అనాథలు, సింగిల్ పేరెంట్, ఎస్సీ, ఎస్టీ, బీసీలు అర్హులన్నారు. 7,8,9 తరగతుల్లో కూడా ఖాళీలకు ఏప్రిల్ 11 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 91103 69460 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

ఇంకొల్లులో పోలీసుల కవాతు


గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఇంకొల్లు (చినగంజాం): సాధారణ ఎన్నికల నిర్వాహణలో భాగంగా మండలంలోని పావులూరు, నక్కలపాలెం గ్రామాల్లో శుక్రవారం పోలీసుల కవాతు నిర్వహించారు. ఇంకొల్లు ఎస్సై ఎస్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో పాటు బీఎస్ఎఫ్ జవానులు ఆయా గ్రామాలలోని ప్రధాన వీధులలో కవాతు నిర్వహించారు. ఎన్నికల బందోబస్తులో భాగంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు తమకు సహకరించాలని ఎస్ఐ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

అద్దంకి: శింగరకొండలో అద్దంకి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు శుక్రవారం రూ.50 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని డైనింగ్ హాల్ నిర్మాణానికి వినియోగించుకోవడం కోసం ఇచ్చినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీ కృష్ణ చెప్పారు.

విద్యార్థినికి రూ.15 వేల సాయం..

అద్దంకి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న విశ్వబ్రాహ్మణ విద్యార్థికి అద్దంకి విశ్వబ్రాహ్మణ సంఘం స్పందించి శుక్రవారం రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం గుడిపాల గ్రామానికి చెందిన కార్పెంటర్ కురుముల భాస్కరాచారి కుమారుడు సూర్యం డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈనేపథ్యంలో నరాలు, కీళ్ల వ్యాధితో బాధపడుతూ వైద్యానికి ఉన్న ఆస్తి అమ్మి సుమారు రూ. 10 లక్షల వరకు ఖర్చు చేశారు. వైద్యానికి ఇంకా డబ్బు అవసమని వైద్యులు సూచించటంతో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘాన్ని ఆశ్రయించగా జిల్లా సంఘాల పిలుపు మేరకు అద్దంకి విశ్వబ్రాహ్మణ సంఘం నగదును అందజేసింది. సహకారం అందించిన దాతలకు సంఘ జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం కృతజ్ఞతలు తెలిపారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి


నగదును కమిషనర్ చక్రవర్తికి అందిస్తున్న పురప్రజలు

చీరాల టౌన్: పురపాలక సంఘంలోని 33 వార్డుల్లో నివాసం ఉండే ప్రజలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాలు, ఖాళీ స్థలాలు కలిగిన వారు విధిగా తమ పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కె.చక్రవర్తి సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీలోని వార్డుల్లో ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మున్సిపాలిటీలో ఉన్న పలు వ్యాపార సంస్థలు, ఖాళీ స్థలాలు, గోడౌన్లు, ఇళ్లకు సంబంధించిన పన్నుల వసూళ్లు చేపట్టారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖ ఆదేశాలతో పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. ఈనెల 31 వరకు కార్యాలయంలో పన్నులు చెల్లించి రశీదులు పొందాలన్నారు. కమిషనర్‌తో పాటుగా మున్సిపల్ ఆర్ఐలు, సిబ్బంది ఉన్నారు.

రెడ్డి జన సంక్షేమానికి కృషి

చీరాల రూరల్: రెడ్డిజన సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రెడ్డి జేఏసీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఆట్ల సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి జేఏసీ కేంద్ర కార్యాలయం ప్రారంభించారు. జిల్లా జేఏసీ అధ్యక్షుడిగా నియామక బాధ్యతలు చేపట్టిన నాటినుంచి రెడ్డి జన సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. తనపని తీరుపై రాష్ట్ర నాయకులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సుబ్బారెడ్డి చెప్పారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బత్తుల బ్రహ్మానందరెడ్డి, జాతీయ రెడ్డి జేఏసీ, రాష్ట్ర జేఏసీ, వివిధ జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు పాల్గొన్నట్లు చెప్పారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ సీతారామయ్య, ఎస్సై జీవి చౌదరి

యద్దనపూడి: మండలంలోని యనమదల, చింతపల్లిపాడు, సూరవరపుపల్లి, అనంతవరం, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో సీఐ సీతారామయ్య శుక్రవారం పరిశీలించారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. ప్రహరీ, మంచినీరు, విద్యుత్ సదుపాయం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు కూడా పకడ్బందీగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై జీవి చౌదరి, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు, వీఆర్వోలు పాల్గొన్నారు